జాషువా రచనలు స్ఫూర్తిదాయకం

శ్రీకాకుళం అర్బన్ : ప్రజలను జాగృతం చేసే రీతిలో గుర్రం జాషువా రచనలు స్ఫూర్తిదాయకమని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేష్ పేర్కొన్నారు. జాషువ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యాన బుధవారం వేడుకలను నిర్వహించారు. ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాషువా సాహితీ సేవ ఎంతో విశిష్టతను సంతరించుకుందని పేర్కొన్నారు. రచనల్లో చలోక్తులు పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ పి.వి.రమణ, తెలుగు అధ్యాపకులు పి.నారాయణరావు, డాక్టర్ ఢిల్లీశ్వరరావు, ఐక్యూఎసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.హరిత, సంస్కృత విభాగాధిపతి డాక్టర్ రామారావు, డాక్టర్ ఎస్.శశిభూషణ్, డాక్టర్ ప్రమీల, డాక్టర్ కె.వాసు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై ఉద్యమాలు తీవ్రతరం

- వామపక్ష నాయకుల హెచ్చరిక
- కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న విద్యుత్ భారాలను ఉపసంహరించుకోకుంటే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలను నిరసిస్తూ కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. విద్యుత్ బిల్లులు తగ్గించాలి ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక ధరలు, అదనపు భారాలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఒకవైపు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు పాలకులు విద్యుత్ ఛార్జీలను పెంచి అదనపు భారం మోపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా విద్యుత్ ఛార్జీల పెంపు, శ్లాబులు మార్చి భారాలు మోపడం, ట్రూఅప్ ఛార్జీలు, ఇంధన సర్‌ఛార్జీలు, కస్టమర్ చార్జీలు, ఫిక్సిడ్ ఛార్జీలు, విద్యుత్ సుంకం పెంచడం, సర్దుబాటు ఛార్జీల పేర్లతో రెట్టింపు భారాన్ని ప్రజలపై వేశారని చెప్పారు. బిల్లులు చెల్లించలేక ప్రజలు గగ్గోలు పెడుతున్నారని, వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యూనిట్‌కు అదనంగా 40 పైసలు చొప్పున సర్దుబాటు ఛార్జీలు వసూలు చేయడం దారుణమన్నారు. వినియోగదారులపై మరో రూ.1500 కోట్లు విద్యుత్ భారాలు మోపేందుకు విద్యుత్ శాఖ పంపిన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే విధిస్తున్న సర్దుబాటు ఛార్జీల భారాలను రద్దు చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు రూ.లక్షల కోట్ల పన్ను రాయితీలు ఇస్తూ సామాన్యులపై భారాలు వేస్తోందని విమర్శించారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వామపక్షాల నాయకులు

ప్రజల ఇబ్బందులు పట్టడం లేదు

మోడీ ప్రభుత్వానికి అదానీ, అంబానీ ప్రయోజనాలు తప్ప సామాన్యుల ఇబ్బందులు పట్టడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజలపై భారాలు వేసి ఆదాయాలు రాబట్టాలని ఆదేశాలు జారీ చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయకపోతే అప్పుకు అనుమతిచ్చేది లేదని బెదిరిస్తోందని, ఈ విధానాలను జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ ఆ విధానాలనే అమలు చేస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. గతంలో వాడుకున్న కరెంటుకు తదుపరి భారం వేసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, చేతివృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రాయితీని అందించాలని డిమాండ్ చేశారు. 200 యూనిట్ల లోపు వినియోగించే పేదలందరికీ ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి, కె.మోహనరావు, నాయకులు పి.ప్రసాదరావు, కె.సూరయ్య, లక్ష్మి, శ్రీదేవి పాణిగ్రాహి, నందోడు, ఎం.గోవర్ధనరావు, డి.పార్వతీశం, ప్రకాష్, సిపిఐ నాయకులు సిహెచ్.గోవిందరావు, ఎ.షణ్ముఖ, ఎం.కృష్ణమూర్తి, సిహెచ్.వెంకటరమణ, యుగంధర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతులను దహనం చేస్తున్న ఉపాధ్యాయులు

ఉద్యోగులకు చీకటి రోజు

జిపిఎస్ బిల్లు ప్రతుల దహనం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, కొత్తూరు, సోంపేట

ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా జిపిఎస్ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి ఆశలను చిదిమేసిందని, బుధవారం ఉద్యోగులకు చీకటి రోజు అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు, ఎస్.కిశోర్ కుమార్ ధ్వజమెత్తారు. శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ కూడలి, కొత్తూరు మండలంలోని మెట్టూరు, సోంపేటలోని ఎంఆర్‌సి భవనం వద్ద జిపిఎస్ బిల్లు ప్రతులను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిపిఎస్ వద్దని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా ఏకపక్షంగా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం సరికాదన్నారు. గ్యారెంటీ లేని పెన్షన్ స్కీమ్‌కు గ్యారంటీ పెన్షన్ అని పేరు పెట్టడం తమను మోసం చేయడమేనన్నారు. కంట్రిబ్యూషన్ కట్టించుకునే విధానం ఆదర్శం ఎలా అవుతుందని ప్రశ్నించారు. భవిష్యత్తులో పాత పెన్షన్ సాధించడం కోసం పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. అందుకు తగిన ఉద్యమ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామన్నారు. అధికారంలోకి రాక ముందు జగన్ సిపిఎస్‌ను వారం రోజుల్లో రద్దు చేస్తామని హామీనిచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల తర్వాత సిపిఎస్ రద్దు చేయకుండా గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ పేరుతో మరో మోసానికి తెరలేపారని ధ్వజమెత్తారు. పాత పెన్షన్ విధానం తప్ప మరేదీ ఆమోదించేది లేదని తేల్చిచెప్పారు. గత పిఆర్‌సిలో అంకెల గారడీ చేసిన జగన్ ప్రభుత్వం అదే రీతిలో జిపిఎస్ విధానంలో అవలంభిస్తోందన్నారు. విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్మించి ఒపిఎస్ సాధించే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు హెచ్.అన్నాజీరావు, పి.సూర్యప్రకాశరావు, జి.సురేష్, వై.ఉమాశంకర్, డి.ప్రకాశరావు, కె.విజయ్‌కుమార్, ఎల్.బాబూరావు, జి.రాజేష్, బి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్‌పై చేయి చేసుకుంటున్న సిఐ శంకరరావు

గిరిజనుడిపై సిఐ, ఎస్ఐ జులుం

- డ్రైవర్‌పై చేయి చేసుకోవడంతో ఉద్రిక్తత
- గోతులు కప్పుతుంటే కొట్టడంపై టిడిపి నేతల నిలదీత

ప్రజాశక్తి - పలాస

గిరిజన ట్రాక్టర్ డ్రైవర్‌పై కాశీబుగ్గ రూరల్ సిఐ శంకరరావు, ఎస్ఐ షేక్ ఖాదర్‌భాషా చేయి చేసుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి ఆధ్వర్యాన చేపడుతున్న రిలే నిరాహార దీక్షా శిబిరం ముందు గోతులు పూడ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ట్రాక్టర్‌తో తీసుకొచ్చిన క్రషర్‌ను వేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. తాము కేవలం గోతులు మాత్రమే కప్పుతున్నామని పోలీసులకు వివరించారు. వారు చెప్పింది వినకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని, ట్రాక్టర్‌ను పక్కకు పెట్టాలని సిఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. లొత్తూరుకు చెందిన గిరిజన డ్రైవర్ సవర వల్లభరావు ట్రాక్టర్‌ను పక్కకు పెడుతున్న సమయంలో సిఐ శంకరరావు చెంప చెల్లుమనిపించారు. ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా కూడా చేయి చేసుకున్నారు. ట్రాక్టర్‌తో పాటు డ్రైవర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లొడగల కామేష్ యాదవ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాలి కృష్ణారావు, కౌన్సిలర్ జి.సూర్యనారాయణ, పట్టణాధ్యక్షులు బడ్డ నాగరాజు తదితరులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఆందోళనకు ఉపక్రమించారు. వారిని పోలీసులు అడ్డుకొని నోటీసులపై సంతకాలు చేయాలని ఒత్తిడి చేశారు. అందుకు టిడిపి నాయకులు నిరాకరించారు. రహదారిపై గుంతలు వైసిపి నేతలు కప్పలేకపోతున్నారని, తాము ఆ పనిచేస్తుంటే అడ్డుకోవడం ఏమిటని టిడిపి నాయకులు ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని పోలీసులు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గిరిజన డ్రైవరుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గిరిజన డ్రైవరుపై పోలీసులు దాడి చేయడం అమానుషమని గిరిజన సంఘం నాయకులు సవర రాంబాబు అన్నారు. పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చిన ట్రాక్టర్ పలాసకు చెందిన వైసిపి నాయకుడిది కావడంతో వెంటనే విడిచిపెట్టారు. గిరిజన డ్రైవర్‌పై సిఐ చేయి చేసుకున్న ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

అర్జీల పరిష్కారంతోనే గుర్తింపు

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని, అప్పుడే అధికారులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత అధికారులకు సమస్యలు వివరిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ఎస్‌పి రాధికతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు తమ సమస్యలు తెలియజేస్తూ వినతిపత్రాలను అందించారు. అధిక సంఖ్యలో బెంతుఒరియాలు తరలివచ్చి అర్జీలను అందించారు. రత్తకన్నకు చెందిన యువత వచ్చి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ ఇచ్చినట్లే ఇచ్చి రద్దు చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని కలెక్టర్ చెప్పారు. పట్టణంలో ఆక్రమణకు గురైన బెల్లుపడ చెరువు సమస్యపైన, రత్తకన్న జగనన్న కాలనీలో ఆక్రమణలపై పలువురు లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. వారం రోజుల్లో ఈ సమస్య పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ గురుప్రసాద్‌ను కలెక్టర్ ఆదేశించారు. అడ్డుకునే వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని సూచించారు. మున్సిపల్ చైరపర్సన్ రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్ లాభాల స్వర్ణమణి, భారతీ దివ్య, ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. బాలకృష్ణాపురానికి చెందిన ఆరో తరగతి చదువుతున్న బదకల జ్యోతి సోరియాసిస్‌తో బాధపడుతోందని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన తక్షణమే స్పందించి రూ.50 వేలు మంజూరు చేయడంతో పాటు పెన్షన్ ఇప్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, డిఇఒ వెంకటేశ్వరరావు, హౌసింగ్ పీడీ గణపతిరావు, డ్వామా పీడీ చిట్టిరాజు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చిన్నారి సమస్యను కలెక్టర్‌కు వివరిస్తున్న జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

పోలింగ్ కేంద్రాలు పరిశీలన

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. బ్రాహ్మణ వీధి ఒరియా స్కూల్‌లో ఉన్న 47, 48 పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మార్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ సీతారామ్మూర్తి, డిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులో అప్రమత్తత అవసరం

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. ఇచ్ఛాపురం సరిహద్దు ప్రాంతం పురుషోత్తపురం చెక్‌పోస్టును బుధవారం పరిశీలించారు. సిసి కెమెరాలు ఎక్కువగా ఉండేలా చూడాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, స్థానిక పోలీసులు సమన్వయంతో నిరంతరం తనిఖీ చేసి గంజాయి, నాటుసారా, మద్యం అక్రమ రవాణాను అడ్డుకోవాలని ఆదేశించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో సిబ్బంది అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతకుముందు ఇచ్ఛాపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. సిబ్బంది సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాశీబుగ్గ డిఎస్‌పి నాగేశ్వర్‌రెడ్డి, సిఐ ఈశ్వరచంద్ర ప్రసాద్, పట్టణ, రూరల్ ఎస్‌ఐలు గోవిందరావు, రమేష్ పాల్గొన్నారు.

సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి రాధిక

700 ఓటర్లు పైబడి ఉన్న...

అపార్ట్‌మెంట్లలో ప్రత్యేక పోలింగ్ కేంద్రం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పోలింగ్ కేంద్రానికి దూరంగా ఉన్న, 700 ఓటర్లకు పైబడి ఉన్న అపార్ట్‌మెంట్లు, గృహ సముదాయాలను గుర్తించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి తెలిపారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై పలు రాజకీయ పార్టీలు, సంబంధిత అధికారులతో ఆయన ఛాంబరులో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసౌకర్యంగా ఉండి అవసరమున్న పోలింగ్ కేంద్రాలను మార్చాలన్నారు. పి.ఎస్ నంబరు 123 గతంలో గుజరాతీపేటలో ఉండేదని దాన్ని మార్చి చౌదరి సత్యనారాయణ కాలనీలో ఏర్పాటు చేశారని, దాన్ని పాత కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని టిడిపి నాయకులు పి.ఎం.జె బాబు సూచించారు. గార మండలం మొగదలపాడులో పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. 700 మంది ఓటర్లు దాటిన అపార్టుమెంట్లను గుర్తించి, అటువంటి ప్రదేశాల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సూచనలు చేయాలని డిఆర్‌ఒ కోరారు. సమావేశంలో వైసిపి నాయకులు రౌతు శంకరరావు, బిజెపి నాయకులు చల్లా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఆర్‌ఒ గణపతిరావు

పోర్టు రైల్వే లైన్‌కు భూములు పరిశీలన

ప్రజాశక్తి - నౌపడ

మూలపేట పోర్టు నిర్మాణంలో ముఖ్యమైన రైల్వే లైన్‌కు విడుదలైన నోటిఫికేషన్‌లోని భూములను జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ బుధవారం పరిశీలించారు. కూర్మనాథపురం, కోటపాడు పరిధిలోని రైల్వే లైన్‌కు అవసరమైన భూముల వివరాలను అధికారులను అడిగి వివరాలు ఆరా తీశారు. ప్రధాన రైల్వే లైన్ నుంచి పోర్టుకు అనుసంధానించే రైలు మార్గం కలిపే జంక్షన్‌ను పరిశీలించారు. రెవెన్యూ సర్వే అధికారులు మ్యాపు ద్వారా సేకరించే భూముల వివరాలను ఆయనకు వివరించారు. అనంతరం నౌపడలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఎర్త్ ఫిల్లింగ్ పనులను పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని పోర్టు అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సంతబొమ్మాళి తహశీల్దార్ చలమయ్య, పలువురు సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

రైల్వే లైన్లు వేయబోయే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జెసి నవీన్

సామాజిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

విజృంభిస్తున్న డయేరియా

ప్రజాశక్తి - కొత్తూరు

కొత్తూరు మండలంలో డయేరియా విజృంభిస్తోంది. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ఆసుపత్రి సుమారు లక్ష జనాభాకు వైద్య సేవలందిస్తోంది. కొత్తూరు మండలంతో పాటు పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం, సీతంపేట, ఒడిశా రాష్ట్రం హడ్డుబంగి, కాశీనగర్ నుంచి రోగులు ఈ ఆస్పత్రికే వస్తుంటారు. అందుబాటులో వైద్యులున్నా ఎక్స్‌రే, స్కానింగ్ యంత్రాలతో పాటు ఇతర పరికరాలు లేకపోవడంతో రోగులను జిల్లా కేంద్రంలోని సర్వజనాస్పత్రికి రిఫర్ చేయాల్సి వస్తోంది. ఆస్పత్రిలో 30 బెడ్లు ఉండడంతో ఇన్ పేషెంట్లకు సరిపోవడం లేదు. ఒకే బెడ్‌పై ఇద్దరు, ముగ్గురు రోగులు వైద్యం పొందే పరిస్థితి ఏర్పడుతోంది. కొత్తగా నిర్మాణంలో ఉన్న అదనపు భవనాలు అందుబాటులోకి వచ్చే వరకు ఇబ్బందులు తప్పవని వైద్యాధికారులు చెప్తున్నారు. మండలంలోని మాకవరం నుంచి ఇద్దరు, నేతాజీనగర్ నుంచి ముగ్గురు, కుంటిభద్ర నుంచి ఇద్దరు, పార్వతీపురం జిల్లా భామిని మండలం యతాంగూడెం నుంచి ముగ్గురు ఈ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అందరి పరిస్థితి బాగానే ఉందని ప్రధాన వైద్యాధికారి జి.వేణుగోపాలరావు తెలిపారు. వేడినీళ్లు తాగడం, చేతులు పరిశుభ్రం చేసుకోవడం, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం చేసుకోవాలని సూచించారు. పారిశుధ్య పనులు పంచాయతీలు చేపట్టాలన్నారు.

జామియా మసీదు అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలోనే అతి పెద్ద జామియా మసీదు అభివృద్ధికి పర్యాటక శాఖతో పాటు నగరపాలక సంస్థ నుంచి అవసరమైన అన్ని చర్యలు చేపట్టనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.ఓబులేసు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవంలో భాగంగా హెరిటేజ్ వాక్ ప్రత్యేక ర్యాలీని నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాల నుంచి సూర్యమహల్ కూడలి వరకు బుధవారం నిర్వహించారు. లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్‌పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కట్టడాలు, వాటి చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ ఏడాది పర్యాటక ప్రాంతాల్లో పచ్చదనాన్ని మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో పురాతన ఆలయాలు, పర్యాటక ప్రదేశాలు, చూడచక్కని సముద్ర తీరాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు గీతా శ్రీకాంత్, యూత్ కోఆర్డినేటర్ ఉజ్వల్, సెట్‌శ్రీ సిఇఒ ప్రసాదరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి బాలమాన్ సింగ్, జిల్లా ఉపాధి కల్పనాధికారి సుధ, ఇంటాక్ పూర్వ కన్వీనర్ రాధాప్రసాద్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్ర, జామియా మసీద్ అధ్యక్షులు మహిబుల్లాఖాన్, ఉపాధ్యక్షులు సర్ఫరాజ్, కార్యదర్శి అక్బర్‌బాషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలు వినియోగించుకోవాలి

శ్రీకాకుళం : జిల్లా పోలీసు యంత్రాంగం అందిస్తున్న ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఆ సమయంలో ఇంటికి తాళం వేసుకుని వెళ్లే పరిస్థితిలో ఎల్‌హెచ్‌ఎంఎస్ ఎపి పోలీస్ యాప్‌లో సదురు ఇంటి చిరునామా వివరాలను తెలియజేయాలని సూచించారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలను అమర్చడంతో పాటు ఇంటి వద్ద గస్తీ పెంచనున్నట్లు తెలిపారు.

కెమెరాలకు రిక్వెస్ట్ చేసే విధానం

https://play.google.com/store/apps/details?id=com.msm.lhmsappolice గూగుల్ ప్లేస్టోర్ ద్వారా పై లింక్ ద్వారా ముందుగా వ్యక్తిగత వివరాలతో రిజిస్ట్రేషన్ చేసిన అనంతరం ఐడి నంబరు వస్తుందని తెలిపారు. గృహ యజమానులు ఇంటికి తాళం వేసి ప్రయాణానికి వెళ్లేటప్పుడు పైన తెలిపిన యాప్‌లో పోలీస్ రిక్వెస్ట్ అప్షన్ ద్వారా ప్రయాణం తేదీ, సమయం వంటి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంగా ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది సదురు ఇంట్లో కెమెరాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు.

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం లీగల్

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా కోర్టు ప్రధాన గేటు వద్ద బార్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, బిసి అసోసియేషన్ అడ్వకేట్స్ ఆధ్వర్యాన న్యాయవాదులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు సమాజంలో రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంక్షేమ నిధిని రూ.నాలుగు లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచాలన్నారు. న్యాయమూర్తుల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఎల్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కూన అన్నంనాయుడు, బిసి అసోసియేషన్ అడ్వకేట్ అధ్యక్షులు ఉమామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చౌదరి లక్ష్మణరావు, సీనియర్ లాయర్లు సనపల హరి, పొన్నాడ వెంకటరమణారావు, ఎం.భవానీ ప్రకాష్, గోవింద్, పొన్నాడ రాము, డి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రోఫీని అందజేస్తున్న గాంధీ

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

ప్రజాశక్తి- ఆమదాలవలస

క్రీడలతో యువకులకు ఉజ్వల భవిష్యత్ ఉందని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, నియోజకవర్గ సీనియర్ నాయకులు సువ్వారి గాంధీ అన్నారు. మండలంలోని కొర్లకోటలో మా గ్రామ అభివృద్ధి సంఘం ఆధ్వర్యాన మంగళవారం రాత్రి నిర్వహించిన జిల్లాస్థాయి కబాడీ టోర్నమెంట్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం అధిక ప్రోత్సాహాన్ని అందిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తుందన్నారు. క్రీడల్లో యువతీ యువకులు రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కబడ్డీ క్రీడల్లో ప్రథమ స్థానాన్ని శ్రీకాకుళం రూరల్ మండలంలోని సింగుపురం జట్టు సాధించింది. ద్వితీయ స్థానం మండలంలోని అక్కులపేట, తృతీయ స్థానం కొర్లకోట, గురవాం జట్లు సాధించాయి. పోటీల్లో గెలుపొందిన జట్లుకు గాంధీ బహుమతులు, షీల్డ్‌లను అందజేశారు. ప్రథమస్థానం సాధించిన జట్టుకు రూ.12 వేలు, ద్వితీయ స్థానం సాధించిన జట్టుకు రూ.9 వేలు, తృతీయ స్థానం సాధించిన జట్టుకు రూ.6 వేలు నగదు బహుమతులను అందజేశారు. అలాగే బెస్ట్ ఆల్ రౌండర్, బెస్ట్ రైడర్, బెస్ట్ డిఫెన్స్ సర్ లకు చెరో రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సువ్వారి అనిల్, పేడాడ వైకుంఠరావు, పేడాడ అశోక్, అన్నెపు భాస్కరరావు, చింతాడ శివకుమార్, పైడి విజయ్, బగాది నేతాజీ, పెయ్యల ప్రసాద్, గురుగుబెల్లి రాజశేఖర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న రాజ్యలక్ష్మి

కలెక్టర్ దృష్టికి ఇచ్ఛాపురం సమస్యలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన 'జగనన్నకి చెబుదాం' కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ దృష్టికి మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ఇచ్ఛాపురంలో నెలకొన్న పలు సమస్యలను తీసుకొచ్చారు. ఇందులో ప్రధానంగా ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో బెల్లుపడ రోడ్డు మార్గంలో కోటేరుబంద చెరువులో చుట్టుపక్కల ఆక్రమణలు తొలగించి సర్వే జరిపించాలని, పురపాలక సంఘానికి సంబంధించిన మంచినీటి సదుపాయం కల్పించే సమగ్ర తాగు నీటి పథకం పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని కోరారు. నేషనల్ హై వే నుంచి బెల్లుపడ మీదుగా ఇచ్ఛాపురం టౌన్‌లోకి వెళ్ళే మార్గంలో భారీ వాహనాలు రాకుండా నిరోధించాలని, బెల్లుపడ లే అవుట్ కోర్టులో ఉన్న కారణంగా వేరొక స్థలం మంజూరు చేయాలని కోరారు. పురుషోత్తపురంలో బృందావన కాలనీలో విద్యుత్ సరఫరా సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు.

శివరాంపురం రోడ్డుకు మోక్షమెప్పుడో?

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

నగరంపల్లి పంచాయతీ శివరాంపురం రోడ్డుకు మోక్షమెప్పుడోనని స్థానికుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. 2018 డిసెంబరు 5న అప్పటి ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ శంకుస్థాపన చేశారు. అనంతరం వైసిపి అధికారంలోకి వచ్చింది. ఈ రోడ్డుకు 2020 సెప్టెంబరు 8న మత్స్య, పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మళ్లీ శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల కోసం తీసుకున్న శ్రద్ధలో పనులు పూర్తి చేయడానికి కనబరచడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిప్స్, రాళ్లు పేర్చి దానిపై క్రషర్ బుగ్గి పోసి వదిలేశారు. ప్రస్తుతం రాళ్లు తేలి నడవడానికి సైతం ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి

అధ్వానంగా ఉన్న శివరాంపురం రోడ్డు

9న నగరంపల్లిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు శివరాంపురం రోడ్డు పూర్తి చేయకపోవడంతో ఆ గ్రామం వెళ్లాలంటే సిగ్గు వేస్తుందని మంత్రి వద్ద తన ఆవేదన వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం సాక్షిగా నెల రోజుల్లో శివరాంపురం రోడ్డు పనులు మొదలు పెడతామని మంత్రి హామీ ఇచ్చారు. ఏడు నెలలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా తయారైనాయని స్థానికులు వాపోతున్నారు. టిడిపి, వైసిపి నాయకులు వేసిన శిలాఫలకాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

భూమి కొనుగోలుకు పాలకమండలి ఆమోదం

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అవసరాల కోసం సమీపాన దూసి ప్రవీణ్‌కు చెందిన 13.63 సెంట్లు వీస్తీర్ణం గల భూమిని కొనుగోలు చేసేందుకు పాలక మండలి ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదం తెలిపింది. ఆలయ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో ఇఒ వి.హరిసూర్యప్రకాష్ అధ్యక్షతన బుధవారం పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎక్స్ అఫిషియో మెంబర్, ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఎపాల్గొన్నారు. ప్రస్తుతం ఆలయ అభివృద్ధికి అవసరమైన పనులు చేపట్టేందుకు ప్రతిపాదించారు. అందులో భాగంగా అక్టోబరు 4 నుంచి 10 వరకు ధర్మప్రచార వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఇఒ తెలిపారు. అరసవల్లి బ్రాహ్మణవీధిలో ఉన్న 13.63 సెంట్లు భూమి/ 664 గజముల ఖాళీ భూమిని విక్రయించేందుకు స్థల యజమాని ప్రవీణ్ అంగీకారం తెలపడంతో ఆభూమిని కొనుగోలు చేసేందుకు నిర్ణయించారు. అలాగే దేవస్థానంలో ఉచిత క్యూ లైన్ల భవనంపై బాగాన దాతల సహకారంతో కొత్తగా పది విశ్రాంత గదులు నిర్మించడానికి ఆమోదం తెలిపారు. దాతలే స్వయంగా వీటిని నిర్మించేందుకు అంగీకారం తెలిపారు. వారుతో ఒప్పందం ప్రకారం ప్లాన్‌ను ఇంజినీరింగ్‌శాఖ అధికారులు అనుమతించేందుకు

మాట్లాడుతున్న ఇఒ హరిసూర్యప్రకాష్

వీలుగా సభ్యులు ఆమోదం తెలిపారు. రూ.35 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుమతించారు. దేవస్థానంలో పనిచేస్తున్న కన్సాలిడేటెడ్, దినసరి కూలీల ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరుకాని సిబ్బందిని పూర్తిగా విధులు నుంచి తొలగించడానికి పాలకమండలి సభ్యులు ఆమోదం తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణంలోని ఇంద్రపుష్కరిణి పనులు త్వరితగతిన ప్రారంభించి పనులు పూర్తి చేయాలని సభ్యులు ప్రస్తావించారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో కొత్తగా రాజగోపురం నిర్మించేందుకు సభ్యులు ప్రతిపాదించారు. పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, లుకాలపు గోవిందరావు, జలగడుగుల శ్రీనివాస్, ద్వారపు అనురాధ, జోగి మల్లెమ్మ, మైలపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

సిఎం దృష్టికి బెంతు ఒరియా సమస్య

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

సిఎంకు వివరిస్తున్న సాయిరాజ్

ఎపి అసెంబ్లీ వద్ద సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ఒరియా తరగతుల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ బుధవారం తీసుకొచ్చారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రాంతంలోని బెంతు ఒరియాకు సంబంధించి సత్వరమే న్యాయం చేయాలని కోరారు. అలాగే సోంపేట మండలం బీల ప్రాంతంలో థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యమంలో 725 ఉద్యమ కారులపై కేసులు నేటికీ కొనసాగుతున్నాయని వివరించారు. దీంతో విద్యార్థులు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. యువత విదేశాలకు వెళ్లడానికి పాస్ పోస్టులు లేక ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. వయోవృద్ధులు, రైతులు, మత్స్యకారులు నిత్యం కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. పవర్ ప్లాంట్ కేసులను ఎత్తివేయాలని కోరారు. దీనిపై సిఎం సానుకూలంగా స్పందించారని సాయిరాజ్ తెలిపారు.

రేపు స్పందన

ఆమదాలవలస : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఈ నెల 29న స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఎన్.గణపతిరావు తెలిపారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలం, పట్టణంలోని ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా స్పందన కార్యక్రమంలో తెలియజేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలన్నారు.

బలవర్ధక ఆహారంతో రక్తహీనతకు చెక్

ఐసిడిఎస్ పిఒ శార్వాణి

వజ్రపుకొత్తూరు : బలవర్ధక ఆహారం తీసుకోవడం ద్వారా గర్భిణుల్లో రక్తహీనత సమస్యలు తలెత్తవని ఐసిడిఎస్ కాశీబుగ్గ ప్రాజెక్టు పిఒ డి.శార్వాణి అన్నారు. మండలంలోని వెంకటాపురం సెక్టార్‌లో బుధవారం పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం పిహెచ్‌సి వైద్యాధికారి అంజలి గర్భిణులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రసవం ప్రభుత్వ వైద్యశాలలోనే చేసుకోవాలని, ప్రసవ సమయానికి 11 యూనిట్ల రక్తం ఉండే విధంగా ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారాన్ని ప్రదర్శించారు. పిఒ శార్వాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధక ఆహారం

మాట్లాడుతున్న పిఒ శార్వాణి

అందిస్తున్నామని తెలిపారు. గుడ్డు, పాలు, ఆకుకూరలు, కాయగూరలు, చేప, మాంసం, పళ్లు క్రమంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ గంగమ్మ, మహిళ పోలీస్ టి.శ్రీలత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే ఊరుకోం

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

మండలంలోని తర్లిపేట పంచాయతీ పరిధిలో ఉన్న జాతీయ రహదారికి అనుకొని ఉన్న సర్వే నంబరు 92-2బిలో 16 సెంట్ల స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకోమని సర్పంచ్ వాడరేవు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు బెవర ఆనందరావు, అంగ గున్నయ్యలు హెచ్చరించారు. మబగాంకు చెందిన దోమ అప్పారావు వచ్చి ప్రభుత్వ స్థలాన్ని బుధవారం పరిశీలనకు వచ్చారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటినా స్థలం వద్దకు చేరుకున్నారు. అయితే ఆ ఎగువ తనకు కొంత పల్లం

వాగ్వివాదానికి దిగిన గ్రామస్తులు

భూమి ఉందని, అక్కడకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేపట్టుకుందామని మంత్రి దృష్టికి తీసుకెళ్లానని అప్పారావు తెలిపారు. మంత్రి సూచనలు మేరకే పరిశీలనకు వచ్చానని, ఎవరు ఆపుతారో సూస్తానని అప్పారావు భీష్మించాడు. దీంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి ఈ ప్రాంత రైతులు పండించుకొనే కాయగూరలు నిల్వ చేసుకునేందుకు కోల్డ్‌స్టోరేజ్, హోల్‌సేల్ మార్కెట్ యార్డు నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వానికి విన్నవించామని చెప్పారు. ఇది ఏ ఒక్కరి చేత్తూ కాదని, ప్రజల సౌలభ్యం కోసం అన్ని తరగతుల వారు కలసికట్టుగా కృషి చేస్తున్నామన్నారు.

వివరాలను సేకరిస్తున్న పోలీసులు

ఎపిహెచ్‌బి కాలనీలో చోరీ

శ్రీకాకుళం : నగరంలోని ఎపిహెచ్‌బి కాలనీలోని కె.శ్రీకాంత్ వర్మ, రవివర్మ ఇళ్లల్లో ఎనిమిదిన్నర తులాల బంగారం అపహరణకు గురైనట్లు ఒకటో పట్టణ పోలీసులకు బుధవారం బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ గణేష్ సిబ్బందితో కలిసి సంఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అన్నదమ్ములు కుటుంబాలతో కలిసి ఇంటికి తాళం వేసి మంగళవారం రాజాం బంధువుల ఇంట్లోకి వెళ్లారు. ఇరువురూ రాత్రి ఇంటికి రాకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు రెండిళ్లల్లోకి చొరబడి బంగారం అపహరించినట్లు పోలీసులు గుర్తించారు. ఉదయం ఇరుగుపొరుగు వారు ఇంటి తలుపులు తెరిచి ఉన్నట్లు గుర్తించి వర్మకు ఫోన్‌లో సమాచారం అందజేశారు. వచ్చి పరిశీలించి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు, క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కల్వర్టు వద్ద వెట్‌మిక్సర్‌తో గుంతలను పూడ్చిన అధికారులు

రహదారికి మరమ్మతులు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని వావిలపల్లిపేట నుంచి విఆర్ గూడెం మీదుగా తోలాపి వరకు పాడైపోయిన రహదారికి సోమవారం మరమ్మతులు చేపట్టారు. బిటి రహదారి నిర్మాణం జరిపిన నెలరోజులకే పాడైపోవడంతో దీనిపై 26న 'మూణ్నాళ్ల ముచ్చటే..!' అంటూ ప్రజాశక్తిలో కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టారు. రహదారిలో కల్వర్టుల వద్ద పలుచోట్ల పాడైపోవడంతో వెట్‌మిక్సర్‌తో గుంతలను పూడ్చామని, కొద్దిరోజుల్లో తారువేసి పూర్తిగా గుంతలు లేకుండా చేయనున్నట్లు ఆర్‌ఎండ్‌బి జెఇ ఆంజనేయ నాయక్ తెలిపారు. ఎట్టకేలకు రహదారిలో గుంతలను పూడ్చివేయడంతో పలు గ్రామాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సుధాకర్ ప్రసాద్ సేవలు ప్రశంసనీయం

చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సంఘ నాయకులు

శ్రీకాకుళం అర్బన్ : ఉమ్మడి ఆంధ్రాలో రెవెనూ, రెవెన్యూయేతర ఉద్యోగుల ప్రయోజనం కోసం తోట సుధాకర్ ప్రసాద్ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని రెవెన్యూ సర్వీసుల సంఘం జిల్లా అధ్యక్షులు కంచరాన శ్రీరాములు అన్నారు. నగరంలోని రెవెన్యూ అతిథి భవనంలో సుధాకర్‌ప్రసాద్ వర్థంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ, వ్యక్తిగత సమస్యలు, శాఖాపరమైన అనేక సమస్యలను పరిష్కరించడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. అక్టోబరు ఒకటన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న రాష్ట్ర రెవెన్యూ సర్వీసుల సంఘం 17వ రాక్మి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమావేశానికి పెద్దసంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బి.వి.వి.ఎన్.రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పల వేణుగోపాలరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి జి.ఎల్.ఇ.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు డి.పద్మావతి, జి.రామలింగేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, డివిజన్ సహధ్యక్షులు ఎస్.గణపతి, కార్యదర్శి డి.ప్రకాశరావు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి

టెక్కలి : టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిఎస్‌సి గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని కేంద్ర ప్రభుత్వం వారితో మూడు రకాల ఒప్పందాలు చేసుకున్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందరమ్మ తెలిపారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ కార్యక్రమం, ఈమెయిల్‌ను పంపడం, స్వీకరించడం, ఇంటర్నెట్‌ను బ్రౌజింగ్ చేయడం, పౌర ప్రభుత్వం సేవలను యాక్సిస్ చేయడం, డిజిటల్ చెల్లింపులకు కంప్యూటర్ ఇతర యాక్సిస్ పరికరాలను ఆపరేషన్ చేయడానికి శిక్షణ

ఒప్పంద పత్రాన్ని అందుకుంటున్న ప్రిన్సిపాల్ గోవిందమ్మ

ఇస్తున్నామని అన్నారు. ఈ అవగాహనా ఒప్పందాలు విద్యార్థులకు విజ్ఞానం, అభివృద్ధి, సమాజ సేవా దృక్పథానికి దోహపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో సిఎస్‌సిఎస్ ఈ గవర్నెన్స్ అధికారి వై.రామ్మోహనరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బెపల సతీష్‌కుమార్, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ లూక్‌పాల్, నాక్ కో-ఆర్డినేటర్ ఝాన్సీరాణి, ఆర్ట్స్ విభాగాధిపతి అంపోలు రామారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

34వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థికి పలువురు అభినందించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు వేదికగా ఈ నెల 21వ తేదీ నుంచి 23 వరకు జరిగిన అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో మండలం డోంకురుకి చెందిన డి.యోగేశ్వరి హైజంప్ అండర్ 18 విభాగంలో 1.30 మీటర్లు దూకి కాంస్య పతకం సాధించింది. ప్రధానోపాధ్యాయులు జె.సరోజినీ, పాఠశాల అధ్యాపక బందం, గ్రామస్తులు అభినందించారు.

ఆర్‌టిసి పార్శిల్‌లో గుట్కా బస్తా

పలాస : పలాస ఆర్‌టిసి ఎఎన్ఎల్ పార్సిల్ విభాగంలో నిషేధిత గుట్కా బస్తా రావటం కలకలం రేపింది. పలాస ఆర్‌టిసి డిపో మేనేజర్ టి.సీతారాంనాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం నుంచి 50322935 నంబరుతో ఆహార వస్తువులు కింద ఈ నెల 25న గాజువాక నుంచి పలాసకు చెందిన కుమార్ పేరున రాజు అనే వ్యక్తి పార్సిల్ బుక్ చేశారు. పలాసకు 26న చేరుకుంది. పార్శిల్ విభాగంలో గుట్కా వాసన వస్తుండటంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం ఉదయం అధికారులు తనిఖీ చేశారు. ఆహార వస్తువుల బ్యాగ్లో నిషేధిత గుట్కా ప్యాకెట్లు సుమారుగా 40 కేజీల వరకు ఉన్నట్లు గుర్తించారు. పార్సిల్‌పై ఉన్న ఫోన్

పార్శిల్‌లో వచ్చిన గుట్కా బస్తా

నంబరు ప్రకారం కుమార్ అనే వ్యక్తిని సంప్రదించారు. ఫోన్ నంబరు తనదే అంటూ పేరు మాత్రం తనది కాదని పేర్కొన్నారు. దీంతో సంబంధిత బ్యాగ్‌ను విశాఖపట్నం తిరిగి పంపించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. నిబంధనల ప్రకారం తప్పుడు సమాచారం ఇచ్చిన వ్యక్తులపై, సంబంధిత పార్శిల్ విభాగ ఉద్యోగస్తులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు.

సోంపేట : వివరాలు సేకరిస్తున్న వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్

ఇ-క్రాప్ తప్పనిసరి

సోంపేట : రైతులందరూ తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.శ్రీధర్ తెలిపారు. మండలంలోని బేసి రామచంద్రపురం, పాలవలస గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఆలస్యంగా నాట్లు వేసుకున్న రైతులందరూ ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. అక్టోబర్ మొదటి వారంలో రైతు భరోసా కేంద్రాల వద్ద జాబితాలు పెడుతున్నట్టు తెలిపారు. ఈ క్రాప్ నమోదు చేసుకుంటేనే ధాన్యం విక్రయాలు పంట నష్టపరిహారం వంటి సౌకర్యాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ జగన్మోహనరావు, ఎఒ నరసింహమూర్తి, వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కవిటి: ప్రతి రైతూ తప్పనిసరిగా ఈ-క్రాప్‌లో తన పంట వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి ఆర్.వి.వి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని చండిపుట్టుగ రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం సందర్శించి ఈ-క్రాప్ నమోదుపై ఆరా తీశారు. సిబ్బంది సక్రమంగా పనిచేస్తున్నది లేనిది క్షేత్రస్థాయికి వెళ్లి రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఆర్‌బికె సిబ్బంది వద్ద ఈ-క్రాప్ డేటా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రైతులతో మాట్లాడిన నిరంతరం వ్యవసాయ, ఉద్యానశాఖ సిబ్బందితో రైతులకు సంబంధాలు ఉండాలని, పంటలకు సంబందించి ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కవిటి ఉద్యాన శాఖ అధికారి పోలాకి మాధవీలత, ఆర్‌బికె సిబ్బంది ఎన్.గణపతి, విష్ణు, రైతులు బి.నారాయణ, బి.కాలిబాబు, వై.జ్ఞానమ్మ, జి.ప్రశాంతిలక్ష్మి, బి.నారాయణమూర్తి పాల్గొన్నారు.

రేపు సాయిబాబా స్వర్ణ ప్యాలస్ ప్రారంభం

ప్రజాశక్తి- నరసన్నపేట

ఈ నెల 29న నరసన్నపేట మెయిన్ రోడ్ శ్రీదేవి కాంప్లెక్స్‌లో సాయిబాబా పెరల్స్ వారి సాయి స్వర్ణ ప్యాలస్ సరికొత్త హంగులతో ఉదయం 10.26 గంటలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ చేతులు మీదుగా ప్రారంభిస్తున్నట్లు నానాజీ బ్రదర్స్ తెలిపారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన ఉంటుదన్నారు. ఆ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మెగా ఆఫర్‌ను అందిస్తున్నామని, కొనుగోలుదారులు కొనుగోలు చేసిన బంగారం,

నరసన్నపేటలో
సాయి స్వర్ణ ప్యాలస్ భవనం

వెండి ఆభరణాలపై ఎటువంటి తరుగు, మజూరీ ఛార్జీలు ఉండవని తెలిపారు. వజ్రాభరణాలుపై 12 శాతం తగ్గింపు, కొనుగోలుదారుడి జిఎస్‌టి ఛార్జీలు కూడా తామే చెల్లిస్తామని అన్నారు. అంతేకాకుండా కొనుగోళ్లపై ఆకర్షణీయమైన బహుమతులుంటాయన్నారు. స్కీంలో చేరిన మొదటి నెల వాయిదాలో 50 శాతం డిస్కౌంట్ ఇస్తామని, ఈ అవకాశం ఈ నెల 29 నుంచి వచ్చే నెల 4వ వరకు మాత్రమే ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా రాజేష్ పుట్టినరోజు వేడుకలు

కవిటి : జనసేన నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త లోళ్ల రాజేష్ పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అభిమానులు, పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక చింతామణి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజేష్ అనంతరం స్థానిక ఉషోదయ యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. స్థానిక కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రాజేష్ అభిమానులు, జన సైనికులు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ

కొవ్వొత్తులను వెలిగిస్తున్న రాజేష్

సందర్భంగా ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, జన సైనికులు, అభిమానుల నుంచి లోళ్ల రాజేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

పలుచోట్ల అన్నదానం

ప్రజాశక్తి- కొత్తూరు

స్థానిక పడల వీధిలో వినాయక.చవితి నవరాత్రుల్లో భాగంగా బుధవారం స్థానిక వెంకటేశ్వర కల్యాణ మండపంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. సుమారు 3 వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సారిపిల్లి కిరణ్ కుమార్, కర్ణేన రామారావు, గోవిందరావు, రమణ, లక్మణరావు, కష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం : నగరంలోని సన్‌రైజ్ ఆస్పత్రిలో వినాయక నవరాత్రి ముగింపు సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమంల నిర్వహించారు. ఈ మేరకు ఐదు వందల మంది యాత్రికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సన్‌రైజ్ ఆస్పత్రి అధినేత డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ మేనేజర్ వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆమదాలవలస : మండలంలోని కొత్తవలసలో వినాయక ఉత్సవాలు నేపథ్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు పాల్గొన్న అన్నదానం చేశారు. 1500 మంది వరకు యాత్రికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ భ్యులు అంజయ్య, మాజీ సర్పంచ్ గురుగుబెల్లి మోహనరావు, మాజీ ఉపసర్పంచ్ రోణంకి అప్పన్న, తులసీరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం : అన్నదానం చేస్తున్న డాక్టర్ సురేష్

వైఎస్ఆర్ బీమా అందజేత

సంతబొమ్మాళి : మండలంలోని మరువాడ పంచాయతీ ఆర్.మరువాడలో ఇటీవల బుడ్డ సింహాచలం ఇటీవల మృతి చెందారు. ఈయనకు వైఎస్ఆర్ బీమా వర్తించడంతో తక్షణ సహాయంగా మృతుడి భార్య లక్ష్మికి వైసిపి ఇన్‌ఛార్జి గంట ఈశ్వరరావు, ఎంపిటిసి సూరాడ రామారావు బుధవారం రూ.పది వేలు అందజేశారు. కార్యక్రమంలో మరువాడ మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు సూరాడ జోగారావు, వైసిపి నాయకులు గంట అయ్యప్ప, సాడి రాము, వెల్ఫేర్ అసిస్టెంట్ అంగూరు మధుసూదనరావు, వాలంటీర్లు తిప్పాన సంతోష్ కుమార్, డొంక మురళి పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న రవికుమార్

టిడిపిలోకి పలువురి చేరిక

పొందూరు : మండలంలోని రాపాకలో వివిధ సామాజిక తరగతులకు చెందిన సుమారు 60 కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. శ్రీకాకుళంలోని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ స్వగృహంలో బుధవారం కలిశారు. వీరందరికీ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. గ్రామానికి చెందిన కొంచాడ బుజ్జి, కొంచాడ సన్యాసిరావు, కొంచాడ మనోహరరావు, కండాపు శ్రీనివాసరావు, కండాపు వైకుంఠరావు, కండాపు భాస్కరరావు పాల్గొన్నారు.

పాదయాత్ర చేస్తున్న తులసీ వరప్రసాదరావు

స్థానికులకే టిక్కెట్ ఇవ్వాలి

ప్రజాశక్తి- కొత్తూరు

పాతపట్నం నియోజకవర్గ టిక్కెట్‌ను వైసిపి తరుపున స్థానికులకే కేటాయించాలని వైసిపి జిల్లా కోశాఖాధికారి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు కోరారు. ఈ మేరకు స్థానిక రామాలయం వద్ద బుధవారం పాదయాత్ర చేపట్టారు. స్థానికేతురులు వద్దు... జగన్న ముద్దు అంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారం కొనసాగుతుందని అన్నారు. నియోజవర్గంలో స్థానికేతురులకు టిక్కెట్ కేటాయించడంతో వెనుకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మద్దతుతో ముందుకెళ్తున్నామని అన్నారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పర్యాటక దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల టూరిజమ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. యునెస్కో గుర్తించిన శ్రీకాకుళం జిల్లాలోని పురాతన కట్టడాలను, కేంద్రాలను తెలుసుకోవాలని డైరెక్టర్, ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. ర్యాలీ అనంతరం పర్యాటక రంగాన్ని కాపాడుకోవాలంటూ విద్యార్థులతో 'ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, టూరిజం క్లబ్ కో-ఆర్డినేటర్ ఎస్. బాస్కరబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు

విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విద్యార్థినులకు బోధనా శక్తితో పాటు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేలా నైపుణ్యాభివృద్ధిని పెంచడమే ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశాన్ని కళాశాలలో బుధవారం నిర్వహించారు. స్వయం ప్రతిపత్తి గల కళాశాలలో 18 విభాగాల్లో మేజర్, మైనర్ కోర్సుల పాఠ్యప్రణాళికలు, మోడల్ పేపర్లు తయారు చేయడం, యాడ్ ఆన్ కోర్సులు, సర్టిఫికెట్ కోర్సులు, షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ సర్టిఫికెట్ కోర్సులు, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, లైఫ్ స్కిల్స్ కోర్సుల నిర్వహణపై చర్చించారు. అలాగే ఏడాదిలో నిర్వహించనున్న సెమినార్, వర్క్‌షాప్‌ల నిర్వహణపై సభ్యులు చర్చించారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్.కృష్ణారావు, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (సిఒఇ) టి.ఆదిలక్ష్మి, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పి.ఎస్.కనకదుర్గ, డేటా ఎంట్రీ ఆపరేటరుల సిహెచ్.కాత్యాయని, సంతోష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీకాంత్

బిసి కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో బిసి కులగణనపై సిఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. నగరంలోని వైసిపి కార్యాలయంలో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, శ్రీశయన సంఘం కార్పొరేషన్ చైర్మన్ డి.పి దేవ్‌తో కలిసి బుధవారం విలేకరులతో మాట్లాడారు. వందేళ్ల క్రితం జరిగిన బిసి కులగణన తర్వాత ప్రభుత్వాలేవీ చేపట్టలేదని అన్నారు. బిసి కులగణనకు సంకల్పించి అసెంబ్లీలో బిల్లు పెట్టడం ఆనందదాయమన్నారు. బిసి కుల గణ జరగకపోవడం వల్ల జనాభా దామాషా పద్ధతిలో రాజ్యాంగపరంగా బిసిలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రాజకీయ ప్రాధాన్యతలకు దూరమవుతున్నారని అన్నారు. కులగణనపై ఐఎఎస్‌ల కమిటీ వేయడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. సమావేశంలో రాజాపు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు

విష ప్రచారాలను ప్రజలు నమ్మరు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రజలకు అబద్దాలు చెప్పి ఒకే అబద్దపు ప్రచారాన్ని పదేపదే చెప్పి నమ్మించాలని ప్రయత్నిస్తోందని, ఈ అబద్దపు ప్రచారాన్ని ప్రజలు నమ్మబోరని జనసేన శ్రీకాకుళం మండల నాయకులు వర్మ పేర్కొన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. పార్టీ బలోపేతానికి మండలంలోని అన్ని పంచాయతీల్లో పర్యటించి యువతను పార్టీలోకి చేరేలా ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఇటీవల విజయభేరి సభను విజయవంతంగా నిర్వహించినట్టు పేర్కొన్నారు. మంత్రి ధర్మాన తనయుడు రామ్‌నోహర్ నాయుడు పవన్ కళ్యాణ్ పెయిడ్ ఆర్టిస్టు అంటూ విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. మూడుసార్లు మంత్రిగా పని చేసిన ధర్మాన జిల్లా కేంద్రంలోని కోడిరామ్మూర్తి స్టేడియం నిర్మాణం పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పంటలకు సాగు నీరు అందించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సమావేశంలో జనసేన నాయకులు టి.శ్రీను, టి.తవిటినాయుడు, దివ్వల గణపతి, రాము, ఆదిరెడ్డి హరి, ఇప్పిలి సూర్య తేజ, బొట్ట అర్జున్, కోనారి యశ్వంత్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

మహిళా రైతు సంఘాలకు రుణాలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పంచసూత్రాలు పాటిస్తూ, ఎ-గ్రేడ్‌లో ఉన్న మహిళా రైతు సంఘాల రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, గ్రామ సంఘం కార్యాలయములోనే డాక్యుమెంటేషన్ పూర్తి చేసి రుణాలు మంజూరు చేస్తామని యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని రామచంద్రాపురం పంచాయతీ పొన్నాంపేట గ్రామ సంఘం కార్యాలయంలో రైతు సంఘాల మహిళలతో బుధవారం మాట్లాడారు. కార్యక్రమంలో ఆరు నెలలు పూర్తి చేసుకున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.లక్ష చొప్పున రుణాలు మంజూరు చేశారు. అర్హత గల మహిళా సంఘాలకు వారి పొదుపు ఖాతా నుంచి సభ్యుల అవసరం మేరకు పొదుపు అప్పులు మంజూరు చేశారు. ఎపిఎం పైడి కూర్మారావు, విఒ ఎ.గాయత్రి పాల్గొన్నారు.

మేఘవరం రైతుల శ్రమదానం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మేఘవరం ఆర్.కాలువకు సంబంధించి జి.జి.ఛానల్‌లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను రైతులే ముందుకు వచ్చి శ్రమదానంతో బాగు చేసుకున్నారు. తీరప్రాంత పంచాయతీలకు సాగు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం 'ప్రజాశక్తి'లో 'సాగేదెలా' శీర్షికతో ఈ నెల 26న వార్త ప్రచురి తమైంది. అయినా సంబంధిత అధికారులు స్పందించక పోవడంతో రైతులు నడుం బిగించి పాల తలగాం నుంచి మేఘవరం వరకు వంశధార కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించుకున్నారు.

గుర్రపుడెక్క తొలగిస్తున్న రైతులు

వైసిపికి అన్ని వర్గాలూ దూరం

ఆమదాలవలస : మాట్లాడుతున్న రవికుమార్

ప్రజాశక్తి- జిల్లా విలేకరుల యంత్రాంగం

వైసిపికి అన్ని వర్గాలు దూరమయ్యాయని టిడిపి జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కూన రవికుమార్ అన్నారు. బుధవారం ఆమదాలవలస పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద పొందూరు మండలానికి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, ఇన్‌చార్జులు 'నేను సైతం బాబు కోసం' రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో ప్రజలలో వైసిపిపై అన్ని వర్గాల ప్రజలకు ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టు చేసి జగన్మోహన్ రెడ్డి సైకానందం పొందుతున్నారని, అలాగే సంబంధం లేని కేసులో లోకేష్‌ను అరెస్టు చేసిన అనంతరం ఎన్నికలకు వెళ్లి గెలుపొందాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారని, ఆ కల నెరవేరదని అన్నారు. ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై రవికుమార్ సంతకం చేశారు. అనంతరం చంద్రబాబు నాయుడుకు మద్దతుగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు గాడు నారాయణరావు, టిడిపి నేతలు అనకాపల్లి రంగా, వండాన మురళి, శివ్వాల సూర్యం, అంబళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం : సంతకాలను సేకరిస్తున్న అప్పలనాయుడు

కాశీబుగ్గలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 15వ రోజుకు చేరుకుంది. పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న కాపు సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. ముందుగా మాజీ మంత్రి గౌతు శివాజీ, రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు దీక్షలో కూర్చున్న నాయకులకు నలుపు కండువాలను వేసి దీక్ష ప్రారంభించారు. అనంతరం సాయంత్రం నిమ్మ రసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిరికట్ల విఠల్ రావు, టిడిపి నేతలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నరసన్నపేట కేంద్రంలో నాలుగు మండలాలకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలిపారు మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డోల ప్రసాద్ రావు, లుకలాపు రాంబాబు, జి.చిట్టిబాబు, బైరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

బూర్జ మండలం అల్లెనలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వావిలపల్లి రాంజీ ఆధ్వర్యాన చంద్రబాబ రిమాండ్‌కు నిరసనగా టిడిపి నాయకులు మెడకు ఉరితాడు బిగించుకొని సామూహికంగా ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు వినూత్న రీతిలో నిరసన తెలిపారు.

శ్రీకాకుళం నగరంలోని చేపట్టిన టిడిపి నిరసన దీక్షలో మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, బిసిసెల్ అధికార రాష్ట్ర ప్రతినిధి గండేపల్లి కోటేశ్వరరావు నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్ పాల్గొన్నారు.

పలాస : దీక్షలో మాట్లాడుతున్న గౌతు శివాజీ

కోటబొమ్మాళి టిడిపి కార్యాలయం చేపట్టిన నిరసన దీక్షలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపిపిలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి పాల్గొన్నారు.

నందిగాం టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన దీక్షలో మండల పార్టీ అధ్యక్షులు పి.అజయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

రణస్థలం: చంద్రబాబు రిమాండ్‌కు నిరసనగా రాష్ట్రపతికి టిడిపి నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యాన అర్జునవలసలో పోస్టుకార్డు ఉద్యమంలో భాగంగా లక్ష కార్డులను పోస్టు చేశారు. రాష్ట్రపతి జోక్యం చేసుకొని న్యాయం చేయాలని ప్రజలు సంతకాలు చేశారు.

బూర్జ : మెడకు ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న నాయకులు

3న జిల్లాస్థాయి ఎంపికలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పిలివెందులలో ఉన్న రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశాలకు అక్టోబరు 10 నుంచి 13 వరకు రాష్ట్రస్థాయి ఎంపికలు నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు క్రీడాసాధికార సంస్థ సిఇఒ బి.వి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అకాడమీలో బాడ్మింటన్, బాస్కెట్‌బాల్, హాకీ, టెన్నిస్, వాలీబాల్ క్రీడల్లో బాలురుకు ప్రవేశం కల్పించేందుకు ఎంపిక చేస్తున్నామని అన్నారు. 12 నుంచి 18 ఏళ్ల మధ్య వయసుగల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ ఎంపికలను బ్యాటరీ టెస్ట్, స్కిల్ టెస్టుల ద్వారా నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆసక్తి గల బాలురు తమ జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, 3 కలర్ ఫొటోలు, క్రీడలకు సంబంధించిన పార్టిసిపేషన్, ప్రశంసాపత్రాలతో హాజరు కావాలన్నారు. వివరాలకు 9866098642 సెల్ నంబరును సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ ఐటిఐ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి- పలాస

ప్రిన్సిపాల్ జవహర్‌తో యామిని

గుంటూరులో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ క్రీడా పోటీల్లో పలాస డాక్టర్ వి. కణితీస్ ప్రభుత్వ ఐటిఐలో మొదటి సంవత్సరం ఎలక్ట్రిషియన్ చదువుతున్న విద్యార్థిని అడప యామిని తన ప్రతిభను చాటారు. 10 వేల మీటర్లు, 5 వేలు, 3 వేల మీటర్లు పరుగు పందెంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం, అలాగే రిలే పరుగు పోటీల్లో 3వ స్థానం సంపాదించి జాతీయ స్థాయి పోటీల్లో ఎంపికైనట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ పైల జవహర్ తెలిపారు. అక్టోబరు 15 నుంచి 17వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. కళాశాల ఆవరణలో సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యామిని మరెన్ని విజయాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. యామిని తల్లి శకుంతల గృహిణి కాగా తండ్రి అడప కూర్మారావు తాపీ మేస్త్రీగా పని చేస్తున్నారు. యామిని కొణతల రామారావు వద్ద శిక్షణ పొందుతున్నారు.

శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ గిరిబాబు

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 21, 15 వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణాలకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకతీతంగా వార్డులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కెటి రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, కౌన్సిలర్లు సనపల సింహాచలం, పప్పల ప్రసాద్, మున్సిపల్ ఎఇ అవినాష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- మెళియాపుట్టి

విద్యుత్ లైన్లు మరమ్మతులు చేపడుతున్న సందర్భంగా గురువారం ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గొప్పిలి సబ్ స్టేషన్ పరిధిలో కొత్త లైన్లు వేస్తున్నామని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ

టెక్కలి : తైక్వాండో పోటీల్లో టెక్కలి క్రీడా వికాస కేంద్రానికి చెందిన తాసిల్ కృష్ణస్వామి, ఎం.తపస్వి, జితేంద్ర అనే విద్యార్థులు కనబరిచారని కోచ్ నర్సిపురం శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తైక్వాండ్ పోటీల్లో పాల్గొన్న తమ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పేర్కొన్నారు. వీరిని కోచ్‌తో పాటు సురేష్ అభినందించారు.

సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రజాశక్తి- పలాస

దశాబ్దాల తమ కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు బుధవారం క్షీరాభిషేకం చేసి తమ కృతజ్ఞతలను తెలిపారు. బుధవారం అసెంబ్లీలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ నిర్ణయంతో ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్, సీనియర్ అధ్యాపకుడు పి.చిరంజీవులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం

పోలాకి : గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకి ప్రాధాన్యతనివ్వాలని మండల పరిషత్ ప్రత్యేక సలహాదారులు ముద్దాడ బైరాగి నాయిడు సూచించారు. బుధవారం పోలాకి కేంద్రంలో మన గ్రామం స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ బారత్‌లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ కణితి కృష్ణారావు, వైస్ ఎంపిపి కె.అప్పారావు, సర్పంచ్ ప్రతినిధి మజ్జి లక్ష్మీనారాయణ, ఉరజాం సర్పంచి కణితి సత్తిబాబు, ఎంపిడిఒ ఉషశ్రీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాశీనగర్‌లో ఇంటింటికీ స్నేహహస్తం

పర్లాకిమిడి : గజపతి జిల్లా కాశీనగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ స్నేహ హస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంకు కూడలి నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బాధ్యులు బిజయ పట్నాయక్, సియాలి పంచాయతీ సర్పంచ్ రాంప్రసాద్ పట్నాయక్, రొక్కం జగ్గారావు, రొక్కం మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి- కవిటి

సెప్టెంబరు 25,26 తేదీల్లో శ్రీకాకుళం కేంద్రంగా జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇదివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బ్యాడ్మింటన్ అండర్ -14 విభాగంలో కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.తరుణ్ కుమార్, అండర్ 17 విభాగంలో బిపి మణికంఠ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు బెందాళం మల్లేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా స్విమ్మింగ్ అండర్ -14 (100 మీటర్లు) విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇద్దివానిపాలెం విద్యార్థి వారధి ఉపేంద్ర వర్మ, అండర్ 17 (200 మీటర్స్)లో జోగి మహేంద్ర, అండర్ 17 (400 మీటర్స్)లో వంక జగదీష్ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ఎస్ఎం తనూజ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు ఫాతిమా బేగం, బడే లోకనాధం, జి. ప్రకాష్ రావు, ఎం. దీనారావులను ఆయా పాఠశాలల సిబ్బంది, విద్యార్థులతోపాటు సర్పంచుల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షుడు పాండవ చంద్రశేఖర్, ఎంఇఒ ధనుంజయ మజ్జి, ఉపాధ్యాయులు కె.జానకిరావు, పి.వాసుదేవరావు, ఎ.వెంకటరావు, పిఓకె శర్మ, ఎం.మురళి ప్రకాష్, బెందాళం వెంకటేశ్వరరావు, లమ్మత మురళి అభినందించారు.

నౌపడ : అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నౌపడ: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నౌపడ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం భానుప్రకాష్ బుధవారం తెలిపారు. శ్రీకాకుళం ఆర్ట్స్ మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన జరిగిన ఎంపికలో 17 ఏళ్ల విభాగంలో పాఠశాల విద్యార్థులు మోర్చి బాలభార్గవ్, అండర్-14 విభాగంలో చిదపాన గౌరీ స్వరూపరెడ్డి ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పిలక బృందాదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్యామసుందర్, వ్యాయామ సహాయకులు ఎస్.జనార్ధన్, పిఎంసి చైర్మన్ పిట్ట కోటి, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీకాకుళం అర్బన్ : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన నగరంలోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో బుధవారం యోగా పోటీలను నిర్వహించారు. అండర్-14 బాలుర విభాగంలో టెక్కలి మండలం బలరాంపురానికి చెందిన సంపతిరావు ఆశిష్ మొదటిస్థానంలో నిలిచారు. యదు వంశీ, టి.ఉల్లాస్, కె.దినేష్, టి.ప్రవీణ్ తర్వాత నాలుగు స్థానాల్లో నిలిచారు. అలాగే అండర్-14 బాలికల విభాగంలో జి.లోకేశ్వరి, బి.అపర్ణ, కె.మైత్రి, ఎస్.త్రిష, ఎస్.సుప్రియ నిలిచారు. అండర్-17 విభాగంలో ఇ.చరణ్, కె.శ్యాంకుమార్, టి.జానకిరామ్, జె.లక్ష్మీనారాయణ, జె.సురేష్ నిలిచారు. యోగా స్టేట్ రిసోర్స్‌పర్సన్ బి.శంకరరావు పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన అభ్యర్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. హుకుంపేట పిఇటి ఎస్.శివ, శ్రీదేవి, రమణమ్మలు ఎంపిక కమిటీ సభ్యులుగా వ్యవహరించారు.

క్లాప్ క్లీన్ మిత్రలే ఆరోగ్య రక్షకులు

ప్రజాశక్తి- పలాస

పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పనిచేస్తున్న చెత్తను క్లాప్ క్లీన్ మిత్రలే మన అందరి ఆరోగ్య రక్షకులని ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు అన్నారు. మండలంలోని బొడ్డపాడులో స్కావెంజర్లుగా పనిచేస్తున్న క్లాప్ క్లీన్ మిత్రులతో ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, అధికారులు సామూహికంగా బుధవారం కాఫీలు తాగారు. అనంతరం వారందరికీ సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి మెట్ట వైకుంఠరావు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలోని పిల్లలవలసలో కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమాన్నిసర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యాన నిర్వహించారు. గ్రామంలో అపారిశుధ్యం తొలగించుతూ రెండేళ్లుగా అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం వారికి దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణవేణి పాల్గొన్నారు.

పొందూరు : సన్మానిస్తున్న సర్పంచ్ పోలినాయుడు

నౌపడ: సంతబొమ్మాళి మండలం ఇజ్జవరం పంచాయతీలో బుధవారం క్లాప్ క్లీన్ మిత్ర కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి లావణ్య పారిశుధ్య కార్మికులకు సన్మానించారు. కార్యక్రమలో డిపిఆర్‌సి నాగరాజు, నౌపడ, ఇజ్జవరం కార్యదర్శులు ఎం.రవికుమార్, ఉప్పాడ ఉమాపతి, సచివాలయ సిబ్బంది శ్రీరామ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

పూడికలు తొలగింపు

పలాస: మండలంలోని బ్రాహ్మణతర్లలో బస్టాండ్ సమీపంలో ఉన్న కోనేరులో బుధవారం శ్రమదానం చేసి పూడికలు తొలగించారు. కోనేరులో పూడికలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గుర్తించి పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి ఆధ్వర్యాన యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి శ్రమదానం చేసి కోనేరును శుభ్రం చేశారు. కార్యక్రమంలో గరికి ధర్మారావు పాల్గొన్నారు.

స్వచ్ఛ దూతల సేవలు మరువలేనివి

ప్రజాశక్తి- బూర్జ

జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధన లక్ష్యంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛదూతల సేవలు మరువలేనివని వైస్ ఎంపిపి బుడుమూరు సూర్యారావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలో చీడివలస క్లస్టర్ ఆధ్వర్యంలో ఉన్న ఎనిమిది పంచాయతీల్లోని 16 మంది స్వచ్ఛదూతలకు చీడివలస సచివాలయంలో తేనీటి విందు ఏర్పాటు చేసి సన్మానించారు. కరోనా వంటి కష్టకాలంలో వారు అందించిన సేవలను కొనియాడుతూ అభినందించారు. గ్రామాల్లో చెత్త సేకరణ, వర్మీ కంపోస్టు తయారీ వంటి కార్యక్రమాలు బాధ్యతగా చేపట్టాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రజారోగ్య పరిరక్షణ ద్వారా రైతులకు మేలుకలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఒ రవీంద్రబాబు, ఇఒపిఆర్డి విజయలక్ష్మి, సర్పంచులు బూరి శ్రీరాములు, జిడి వేణు, పలువురు సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలుపుతున్న పారామెడికల్ ఉద్యోగులు

సిఎంకు అభినందనలు

శ్రీకాకుళం అర్బన్ : రాష్ట్ర వ్యాప్తంగా మూడు దశాబ్దాలుగా వైద్య ఆరోగ్యశాఖ పరిదిలో పనిచేస్తున్న 3,300 మంది కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు శాసనసభలో తీర్మానించడం అభినందనీయమని జెఎసి చైర్మన్ హనుమంతు సాయిరాం అన్నారు. నగరంలోని ఎన్‌జిఒ హోమ్‌లో బుధవారం నిర్వహించిన కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నిర్ణయం వల్ల జిల్లాలో సుమారు 450 మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు బి.మురళి, డి.సాయిప్రసాద్, బి.వి.రమణ, పి.మన్మథరావు, జి.బాలమురళి, భాస్కరరావు, కె.కోటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలి

ఆందోళన చేస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి- పలాస

మండలంలోని రామకష్టాపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 148కి జాతీయ రహదారి పక్కన ఉన్న 38 ఎకరాల రిజర్వుడు ఫారెస్టు భూములకు రక్షణ కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు డిమాండ్ చేశారు. మండలంలోని రామకష్టాపురం పరిధిలో ఉన్న గిరిజన భూములను రక్షించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందస మండలం రామరాయి, కొయ్యడూరు, గోపుటూరు, గడ్డవీధి, నాలుగు గ్రామాల గిరిజనులకు 38 ఎకరాలు గతంలో పట్టాలు మంజూరు చేశారని, అయితే ఆ భూములను కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమ్మేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 148లో నకిలీ పట్టాలతో బ్యాంకులో రుణాలు కూడా వారు పొందారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి పొజిషన్లో ఉండి రైతు అనుభవంలో ఉంటే వారికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ. కార్యక్రమంలో సవర కామయ్య, సవర తేజా, కష్ణ, నందు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో పశువైద్య శిబిరం

కోటబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వ పశువుల కోసం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అగ్రికల్చర్ అడ్వైయిజరీ బోర్డు మెంబరు, సర్పంచ్ ప్రతినిధి కవిటి రామరాజు అన్నారు. మండలంలోని యలమంచిలి గ్రామంలో పశువులు అనారోగ్య బారిన పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న నిమ్మాడ పశువైద్యాధికారి కె.వెంకటేష్ బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. 64 తెల్లజాతి పశువులకు, 18 దూడలకు, 36 గొర్రెలకు, మేకలకు చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాడి రైతుల కోసం సబ్సిడీపై రుణాలు, యంత్రాలు, గడ్డి విత్తనాలు అందజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.లోకనాథం, కురుడు పశువైద్యాధికారి డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ఎం.ప్రజ్ఞ చైతన్య, మండల పశుసంవర్ధకశాఖ సహాయకులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న రామరాజు